నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 12, ఫిబ్రవరి 2024









# ఆశకోసం కాదు.... ఆశయం కోసమే..

- మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తా...
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు అందిస్తాం
- మహిళలకు జరిగే అన్యాయలపై పోరాటం సాగిస్తాం
- పొంగులేటి, తుమ్మల స్పూర్తితో కాంగ్రెస్ అభివృద్ధికిత పనిచేస్తా
- శక్తి సూపర్ "షీ" జిల్లా కో-ఆర్డినేటర్ హారికనాయుడు

2 లో..

ఖమ్మం ప్రతినిధి, సూర్య (మేజర్‌న్యూస్) - మహిళలతో మమేకమై వారికి జరుగుతున్న అన్యాయాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్ మహిళ అనుబంధంగా ఉన్న శక్తి సూపర్ షీ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం కృషి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానంటూ శక్తి సూపర్ షీ జిల్లా కో-ఆర్డినేటర్ హారిక నాయుడు పలు సందర్భాల్లో ఉద్ఘాటిస్తున్నారు. ఏదో పదవుల కోసమో కాకుండా మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో భాగస్వామ్యం చేసేందుకు కృషి చేయడం జరుగుతుంది. ఆశయ సాధన కోసం రాజకీయాల్లో చేరి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పనిచేసేందుకు హారికనాయుడు ముందుకు సాగుతున్నారు.

## అభివృద్ధికి కేరాఫ్.... కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ.6.75 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం



4 లో..

## ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి

–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



8 లో..

## ప్రజా సంక్షేమమే నా లక్ష్యం..

-నమ్మినవారితో కడవరకు కలిసి ఉంటా...
-కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది..
-బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన గత ప్రభుత్వ పాలకులు...
-కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామెల్



2 లో..

# అక్రమానికి అండా.. దండా

-మానవ అక్రమ రవాణాలో ఎవరి పాత్ర ఎంత
- కొందరి తీరుపై పలు అనుమానాలు?....
- భద్రాచలంలో ఆగని ఆదివాసీల అక్రమ రవాణా జోరు
-వారి అమాయకత్వం వీరికి కాసులు కురిపిస్తుంది
- అది ముమ్మాటికీ అక్రమమే అని తేల్చిన కొందరు
-నోరు మెదపకపోవడంతో పలు అనుమానాల కుతావిస్తుంది
- అధికారుల అండ దండాలు మాత్రం పుష్కలంగా ఉన్నాయా???

2 లో..



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - బతుకు జీవుడా అంటూ పొట్ట చేత పట్టుకుని పనుల కోసం వస్తున్న అమాయక ఆదివా సీలను కొందరు నిట్టనిలువునా దోచుకుంటున్నారు.మారుమూల పల్లెల్లోనూ, అటవీ ప్రాంతాల్లో కాకుండ సాక్షాత్తూ భద్రాచలం నడిబొడ్డున ఈ తతంగం జరుగు తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేదు.

# ఆశతో కాదూ.... ఆశయం కోసమే...









తాను రాజకీయ చైతన్యం కలిగిన సత్తుపల్లి నియోజకవర్గంలో జన్మించి చదువుకుంటున్న సమయంలోనే రాజకీయాలపై ఆసక్తి పెంచుకోవడమే కాకుండా ఆమె తండ్రి ద్వారా అనేక రాజకీయా కార్యకలపాల్లో పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఎఐసిసి నాయకురాలు సోనియాగాంధీ, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల స్ఫూర్తితో ఇటివల జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్ధుల విజయం కోసం కృషి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న మహిళ యువ నాయకురాలు హారిక నాయుడు విధానాలను చూసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి, పార్టీలో ప్రచార కార్యక్రమాలకు బాధ్యతలను అప్పగించారు. పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లోని సామాన్య ప్రజలతో పాటు మహిళలతో కలసి పనిచేయడమే కాకుండా విస్తృత ప్రచార కార్యక్రమాలను నిర్వహించి ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్ధుల గెలుపుకోసం నాయకుడు ఉడత భక్తిగా తన వంతు కర్తవ్యంగా పనిచేశారు. ఆమె అనుసరిస్తున్న విధానాలతో చురుకుదాన్నిన్ని గమనించిన రాష్ట్ర మంత్రుల సహకారంతో మహిళ కాంగ్రెస్ అనుబంధంగా ఉన్న శక్తి సూపర్ షీ కమిటీకి జిల్లా కో–ఆర్డినేటర్‌గా నియమించడం జరిగింది. ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి పట్టణాల వరకు మహిళలను సమీకరించి, సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఒక కార్యచరణను రూపొందించుకున్నారు. ఈ మేరకు ఇటివల ఆ కార్యక్రమానికి సంబంధించి షెడ్యుల్ కోసం ఏర్పాటు చేసిన కరపత్రాలను రాష్టమంత్రులచే ఆవిష్కరింపచేయడం కూడా జరిగింది. సదరు కార్యచరణను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రులతో పాటు కాంగ్రెస్ పార్టీ మంత్రులు దయాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డిల సహకారం హారికనాయుడు తీసుకోనున్నారు. అంతేకాకుండా సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించేందుకు కూడా పక్కా ప్రణాళికను రూపొందించుకోవడం జరిగింది. అంతేకాకుండా మహిళలను రాజకీయంగా చైతన్యపరచడంతో పాటు రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసే ప్రక్రియలో కూడా తాము తమవంతుగా కృషి చేస్తామని హారికనాయుడు మహిళలను చైతన్యపరుస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అన్నివర్గాల ప్రజలకు అందించే కార్యక్రమంలో బాగంగా క్షేత్రస్తాయి నుండి ప్రచారాలను నిర్వహించేందుకు ముందుకు సాగుతున్నారు. ఈ పథకాలు అన్నివర్గాల వారు అందుకునేందుకు వీలుగా అవసరమైన తెల్లరేషన్‌కార్డులను ఇప్పించేందుకు వారితో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేయించే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పొందేందుకు తెల్లరేషన్ కార్డులు ఎంతైనా అవసరమని గుర్తించడం వల్లనే అర్హులైన అందరికి తెల్లరేషన్‌కార్డులను ఇప్పించే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజోపకరమైన పథకాలు భవిష్యత్తు తరాల వారికి కూడా తెలిసేలా విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. పార్టీకి అంకితమై పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తనవంతు కర్తవ్యంగా ముందుకు సాగుతానని చెపుతూనే పార్టీ నిర్ధేశించిన ఆశయాలను నెరవేర్చేందుకే రాజకీయాల్లోకి వచ్చానంటున్న శక్తి సూపర్ "షీ" జిల్లా కో–ఆర్డినేటర్ హారికనాయుడు ఆశయాలు నెరవేరేనా... లేదో... వేచి చూడాల్సిందే...

## అక్రమానికి అండా.. దండా



బహిరంగం గానే సాగుతున్న ఈ మానవ అక్రమ రవాణా భద్రాచలంలో కొందరికి కాసులు పంట పండిస్తుండగా, మరి కొందరికి మామూళ్ల వర్షం కురిపిస్తోంది. వెరసి ఆదివాసీలకు పంటలను మిగులుస్తోంది. వ్యవసాయ సీజన్ తీరాక అడవుల్లో పనులు లేక ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి ఆదివాసీలు భద్రాచలానికి వస్తుంటారు. ఇది గమనించిన కొందరు ఆదివాసీల ఆకలి మంటలను ఆసరా చేసుకొని అతిక మొత్తంలో డబ్బు ఆశ చూపించి వారిని పనులకు వేరే ప్రాంతాలకు కాంట్రాక్టు ప్రతిపాదికన పంపుతున్న దళారుల ఆగడాలు ఆనాటికి హెచ్చు మీరు పోతున్నాయి. ఆదివాసీల కష్టార్జితాన్ని దోసుకొని కాంట్రాక్ట్ హెచ్చుమీరిపోతున్నారు. 50 మందికి పైగా ఉన్న మానవ అక్రమ రవాణా చేసేవారు తమ వద్దకు పనికి రావాలని ఆదివాసీలపై బెదిరింపులకు పాల్పడుతుంటారు. పనికి వస్తే సరే సరి లేదంటే వారి చేతుల్లో ఉన్న సంచులను లాక్కుని వారి వెంట వచ్చేలా చేస్తారు. అప్పటికీ మాటవినకుంటే చేయి చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నయానో భయానో పనులకు పంపిచినప్పటికీ చేసిన కష్టానికి ప్రతిఫలం దక్కడం లేదు. వారి చెమట చుక్కలను ఇక్కడి దళారులు సొమ్ములు చేసుకుని స్వార్జితంలా అనుభవిస్తున్నారు. ఒకప్పుడు పూటగడవటం కూడా కష్టంగా ఉన్న ఏజెట్లుగా చెప్పుకునే వారి స్థితి ఒక్కసారిగా మారిపోయాయి. అక్రమ మార్గాన అర్ధబలాన్ని సంపాదించుకున్న వారు దానినే అంగబలంగా మార్చుకుంటూ ప్రశ్నించేవారినే ఎదిరించే స్థాయికి వెళ్లిపోయారు. ఏదైనా డబ్బులు పడేసి పనులు చేయించుకుంటాం. ఎవరు అడ్డుతగిలే వారిని డబ్బు రుచిచూ పించి కట్టడి చేస్తాం అంటూ బహిరంగంగా చెబుతున్నట్లు తెలుస్తోంది. వారికి ఇంత ధీమా ఎక్కడ్నుంచి వచ్చింది. దీని వెనుక ఉన్నది ఎవరు? ఎవరెవరికి వాటాలు వెలుతున్నాయి. ఏడాది పొడవునా ఎంతముట్టజెబుతున్నారు. అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**–పాత్రధారులు, సూత్రరులు**

మానవ అక్రమ రవాణా ఎక బిగువున ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఏళ్ల తరబడి సజావుగా సాగిపోతుండటం వెనుక అండదండలు పుష్కలంగానే ఉన్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ముందు, వెనుక భాగాల్లో ఆదివాసీలను కూలీలకు తీసుకెళుతూ బహిరంగానే కనిపిస్తున్నా ఇది అధికారులు దృష్టికి రాలేదా.... నిత్యకృత్యంగా మారిన ఈ తంతంగం దళారులతో పాటు కొందరికి కాసులు కురిపిస్తున్నట్లు బహిరంగంగానే చర్చ సాగుతోంది. లేబర్ చట్టాలకు విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యవహారం పూర్తి అక్రమమే అని తెలిసినప్పటికీ ఎందుకు పట్టించు కోవడం లేదు. లైసెన్సులు లేకుండా, కూలీలను ఎక్కడ్నుంచి ఎక్కడికి పంపిస్తున్నదీ అనే వివరాలు లేబర్ ఆఫీస్ లో సమర్పించాల్సి ఉన్నప్పటికీ అది అరకొరగానే సాగుతున్నట్లు తెలుస్తోంది. ఎలాటి అధికారి వివరాలు లేకుండా పనులకు వెళ్లిన చోట అనేక మంది ప్రమాదాలకు గురైన సందర్భాలు లేక పోలేదు, కొన్ని సందర్భాల్లో ప్రాణాలకు సైతం గ్యారెంటీ లేకుండా పోతోంది. అడుగడుగునా నిఘా పెట్టాల్సిన అధికారులు అంటీ ముట్టనట్లుగా వ్యవ హరించడం వల్లే అక్రమం సజావుగా సాగిపోతోందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**–వారి ఇష్టం**

లేబర్ ఏజెంట్లుగా ఎలాంటి అనుమతులు లేకుండా చలామణి అవుతుకొందరు ఇష్టానుసారంగా ఎవరిస్తున్నట్లు తెలుస్తుంది. మరో ప్రక్క ఏవైనా ఆఫీసుల్లో కూలీ పనులు చేయాలంటే కొందరు అధికారులు ముందుగా లేబర్ కాంట్రాక్టర్లకే కబురు పెడుతున్నట్లు తెలుస్తోంది. వారు ఇతర ప్రాంతాల నుంచి పనుల కోసం వచ్చిన ఆదీవాసీలను ఆ పనులు చేసేందుకు పంపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఏజెంట్లు మరింత రెచ్చిపోతున్నారు. అధికారులే నేరుగా తమకు ఫోన్ చేసి కూలీలను పంపాలని అడుగుతున్నారని, ఇక తమ పనులకు అడ్డరానేరారని బహిరంగంగా అంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మానవ రవాణాను చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేదంటే పలు శాఖలు బదనామయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆకలిని, ఆసరా చేసుకొని మానవ అక్రమ రవాణా చేస్తూ , లక్షలు సంపాదించుకునే ఏజెంట్ల ఆగడాల కు అధికారులు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే నా లక్ష్యం..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. తనను నమ్మిన ప్రజలతో కడవరకు కలిసి ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సాగిస్తానని భారతీయ సర్వ సమాజ్ మహా సంఘం తెలంగాణ రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామెల్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సరోజనాపురం గ్రామంలోని ఆయన నివాసంలో పాత్రికేయులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని గత పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ జెండా చేత పట్టి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను పార్టీ నాయకులు పూర్తిగా విస్మరించి తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకులుగా పనిచేసిన వారిని అందలం ఎక్కించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రులుగా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసి దిశా నిర్దేశం చేసిన ప్రొఫెసర్ కోదండరాం లాంటి ఉద్యమకారుడిని బయటకు పంపించేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీల కుటుంబాలకు ఎటువంటి న్యాయం జరగలేదని 170 యాక్ట్ అమల లో ఉన్న ఏజెన్సీలలో బీసీలు అధిక శాతంలో ఉన్నప్పటికీ ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టి బీసీల హక్కులను కాలు రాస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లు అధిక శాతం లో ఉన్నప్పటికీ భూములు కొనుక్కునే పరిస్థితి లేదని, రాజకీయపరంగా ఎదిగే హక్కు కూడా కోల్పోయారని తెలిపారు బీసీల ఓట్లు అయితే కావాలి కానీ బీసీల హక్కులను సాధించడంలో పాలకులు ఎందుకు అడ్డు కట్ట వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలోనే 2001 వ సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు భూమిలేని నిరుపేదలకు అండగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రజల శ్రేయస్ కోసం పోరాడుతుంటే తనపై ఎన్నో అక్రమ కేసులను బనాయించి తనపై వ్యక్తిగతంగా కక్షలను సాధించారని తెలిపారు. తన వెంట నడుస్తున్న ప్రజల కోసం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ఆనందంగా అనుభవించానని ఇటీవల కాలంలో కూడా తనపై అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేశారని ఎన్ని కేసులు పెట్టినా ప్రజల కోసం వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈ దిశలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం 32 సార్లు ఢిల్లీకి వెళ్లి ఐదుగురు కేంద్ర మంత్రులతో చర్చలు జరిపానన్నారు. తనపై ఉన్నవి ఫాల్తు కేసులని నిర్ధారణ అయినప్పటికీ సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఇప్పటికీ తనపై కేసులను చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పేరిట ప్రజలను మోసం చేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజలను విస్మరించిన ప్రభుత్వాలు ఇంతవరకు నిలబడలేదని మరోసారి ప్రజలు రుజువు చేశారని తెలిపారు. మద్దిశెట్టి సామెల్ కాంగ్రెస్ పార్టీలో చేరారని అనడం కంటే కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిగా కుటుంబంలో కొనసాగుతున్నారని అనడం చాలా సంతోషకరమైన అన్నారు. తన కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారమేనని తను ఏనాడు బిజెపిలో పని చేయలేదన్నారు. ఆయన సోదరుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్నారని గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ప్రజలకు ఎనలేని సేవను అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో తనను ఆదరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ, సమాచార , గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత, వ్యవసాయ, కోఆపరేటివ్ మార్కెటింగ్, మరియు వస్త్ర పరిశ్రమ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు మిత్రులు జారే ఆదినారాయణ ల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం చేసి పేదలకు గూడు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరల 10 సంవత్సరాల తర్వాత అర్హత కలిగిన పేదవారికి ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే ఏర్పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయిన జర్నలిస్టులు కూడా ఇళ్లు ఇళ్ళ స్థలాలు ఇచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. మాతృ సమానురాలైన మల్లు నందిని విక్రమార్క వారి ఆశీస్సులతో వారి ఆదర్శంతో ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళతానని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

# భద్రాచలంలో ఆగని మద్యం దందా...!

- ఎం.ఆర్.పి ధరలకు మంగళం...
- 300లకు పైగా బెల్ట్ షాపులువెలసిన వైనం....
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ....
- ఎక్సైజ్ మినిస్టర్ ను కలుస్తాం..
- మీడియా సమావేశంలో టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజీం



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలంలోని రెడ్డి సత్రం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆదివారం ఉదయం రెడ్డి భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మద్యం కొత్త పాలసీ వచ్చిన తర్వాత భద్రాచలంలో మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే, బెల్ట్ షాపులు కూడా ఎమ్మార్పీ ధరకే మద్యం అమ్మకాలు జరగాలి, కానీ ఒక్కొక్క మద్యం క్వార్టర్ పై రూ.20 లు నుండి 30 లు కలిపి అధిక ధరలకు బెల్ట్ షాపులవారు మద్యం అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై భద్రాచలం ఎక్సైజ్ సీఐని కలిసి భద్రాచలం మద్యం బెల్టు షాపులు సుమారు 300 ఉన్నాయని, నెలకు రూ.10 లక్షల వరకు అధికంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, ఒక క్వార్టర్ బాటిల్ పై రూ.20 లు అధికంగా వసూలు చేస్తే బెల్ట్ షాపులు మరో రూ.20 లు అధికంగా మొత్తం రూ.40 వరకు సామాన్య ప్రజలు వద్దనుండి అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయం పై చర్యలు తీసుకోవాలని కోరగా తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎక్సైజ్ సీఐ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బెల్ట్ షాపులలో దొరికే బ్రాండెడ్ బాటిల్స్ లైసెన్సు మద్యం దుకాణాలలో దొరకట్లేదనీ, బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు పూర్తయిన తర్వాత లైసెన్స్ మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తున్నారని, స్కూల్స్, టెంపుల్స్, చర్చులు, మసీదులు వద్ద బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని కోరినా పట్టించుకోవడంలేదని, రానున్న రోజుల్లో భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపులను తొలిగించాలని ఎక్సైజ్ ఉన్నత అధికారులను, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలవడం జరుగుతుందని అజీం పేర్కొన్నారు..

## విద్యుత్ ఘాతంతో మహిళ మృతి



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – విద్యుత్ ఘాతంతో మహిళ మృతి చెందిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలం హర్య తండా గ్రామపంచాయతీ దుబ్బ తండా గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే బానోత్ దస్లి వయస్సు 48 సం, వీరికి ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు. రోజులగానే వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చి తాళం తీద్దామని వెళ్లేసరికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి చనిపోవడం జరిగింది అని కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం: ఊరంతా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అవుతుంది అని విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించిన సకాలంలో స్పందించకపోవడంతో విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగింది అని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే లక్ష్మీదేవి పల్లి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి కి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్ టీ సెల్ జిల్లా కార్యదర్శిగా వజ్జ చరణ్

**– నియామక పత్రం అందజేసిన జిల్లా చైర్మన్ డాక్టర్ రవి**



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)– ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ ఎస్‌టి సెల్ కార్యదర్శిగా వజ్జ చరణ్ ను నియమించినట్లు జిల్లా చైర్మన్ డాక్టర్ రవి తెలిపారు. ఇల్లందు మండలం పొలారం గ్రామ పంచాయితీ, వజ్జ వారి గుంపు నివాసి అయిన వజ్జ చరణ్ కు డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్వర్యంలో ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశాలమేరకు ఎస్ టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. వజ్జా మాట్లాడుతూ తన పై నమ్మకం తో పెట్టిన బాధ్యతను శిరసావహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తికి మించి పనిచేస్తానని, దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాననీ చరణ్ తెలిపారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్నిపురస్కరించుకొని వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల వారి ఆధ్వర్యంలో గుండాల రామాలయంలో ఆదివారం అభిషేక పూజలు, గోత్రనామ పూజలు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు దంపతులు, గౌరిశెట్టి చిన్న సత్యనారాయణ, గౌరీ శెట్టి ప్రభాకర్ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. వాసవి మాత త్యాగాన్ని పునికి పుచ్చుకొని వాసవి క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తవిడిశెట్టి నాగరాజు,అయితా శ్రీశైలం, అయితా నాగ మల్లయ్య, శ్రీరంగం శ్రీనివాస్, మానాల ప్రణీత్, ఆర్యవైశ్య మహిళా మణులు, పురోహితులు శ్రీరంగం వెంకటేశ్వర్లు, శ్రీరంగం సనత్ తదితరులు పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



## సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి. సిఐటియు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లిలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే ఎం) కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ల అధ్వర్యంలో స్థానిక సీఐటీయూ ఆఫీసు ఆవరణలో మండల సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి మాట్లాడారు. ఢిల్లీ సరిహద్దుల్లో చరిత్రత్మకమైన రైతాంగ పోరాటాలకు తలొగ్గి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను కేంద్రంలోని మోదీ సర్కార్ ఏ ఒక్కటి కూడా నేటికీ అమలు చేయకుండా, మాటల గారడీ చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజాస్వామిక హక్కులను హరించి వేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు మతోన్మాదానికి ఖండిస్తూ మండల జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతాంగానికి అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ రైతాంగానికి ఇచ్చిన హామీలను. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని పేద, మధ్య తరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణం మాఫీ చేసి 57 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని,విద్యుత్ సవరణ బిల్లు–2022ను ఉపసమరించుకోవాలని, అటవీ సంరక్షణ చట్ట సవరణ నిబంధనలను ఉపసంహరించుకోవాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై దాడులను అరికట్టాలని, సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక సమ్మె లో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం సీఐటీయూ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఈసం నరసింహారావు,కడుదుల వీరన్న, సీఐటీయూ అంగన్వాడీ జిల్లా నాయకులు కొండపల్లి శకుంతల, ఆశా యూనియన్ నాయకులు కుంజ హైమావతి, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నేత కుంజ రమేష్ ,మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ జిల్లా నాయకులు నాగలక్ష్మి,ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ యూనియన్ నేతలు కుంజ జయ,కవిత వజ్జ పద్మ,మహేశ్వరి, బీ మంగి, హచ్చి బీ ,బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



**– అఖిలపక్ష రాజకీయ సామాజిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్):–ఫిబ్రవరి 16 న దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్ ను విజయవంతం చేయాలని భద్రాచలం సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ సమావేశంలో సిఐటియు, ఐయన్‌టియూసీ, ఏఐటీయూసీ, ఇఫ్టు, కార్మిక సంఘాలు , కాంగ్రెస్ ,సిపిఎం సిపిఐ టిడిపి ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ముస్లింమైనార్టీ సామాజిక సంఘాలు హోటల్ ఓనర్స్ అసోసియేషన్స్ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు , టిడిపి రాష్ట్ర నాయకులు ఎస్.కె అజీమ్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలు కారణంగా దేశవ్యాప్తంగా ఈ నెల 16న భారత్ బంద్ నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగినదని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అంబానీ ఆదాని లాంటి బడా పెట్టుబడుదారుల కోసం పనిచేస్తూ మతం ముసుగులో ఈ దేశా ప్రజలు బతకలేని పరిస్థితి తీసుకొచ్చిందని వ్యవస్థను భ్రష్టు పట్టించే పద్ధతిలో విధానాల అమలు చేస్తూ రాజ్యాంగాన్ని అమలు చేయకుండా మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకెళ్తూ కులం పేరుతో మతం పేరుతో ప్రజలను వేరు చేస్తూ అసమానతలు పెంచుతూ ప్రజలను రెచ్చగొడుతూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాలను ఏకపక్షంగా ఏర్పాటు చేసుకుంటూ గొప్ప పరిపాలనందిస్తున్నామని ప్రజలను మతం మత్తులో ఉంచుతుందని దీనికి వ్యతిరేకంగా రాజకీయ పక్షాలు కార్మికులు కర్షకులు ఏకమై నిర్వహించబోయే దేశ వ్యాప్త సమ్మెను భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నరేష్, సిపిఐ నాయకులు శివాజీ, ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ శివ ప్రశాంత్, ముస్లిం మైనారిటీ నాయకులు మునాఫ్ మస్తాన్, సామాజిక సేవకులు గాదే మాధవరెడ్డి, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మినీ హోటల్ అధ్యక్షులు జిందా, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్రాజు, దాసరి శేఖర్, సిఐటియు నాయకులు వైవి రామారావు, పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి, యన్ లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజ శ్రీను, అప్పారి రాము, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను వెంటనే ఆపి వేయాలి

**-సింగరేణికి కేటాయించాలి**
**-ఏఐటీయూసీ నేతలు కె .సారయ్య, యండి నజీర్ అహ్మద్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో బొగ్గు బ్లాక్ ల వేలంపాటలను ఆపి, సంస్థకు కేటాయించాలని,అలాగే వేలంపాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక జేకెఓసి నందు జరిగిన ఫిట్ మీటింగ్ లో వారి మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు అదేవిధంగా ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను సింగరేణిలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనేఉపసంహరించుకోవాలని,కోల్ ఇండియాలో నడుస్తున్న 160 బొగ్గు గనులను క్యాపిటల్ మానిటైజేషన్ పేరుతో అమ్మివేస్తుందని,కొత్తగా మైన్స్ ను కేటాయించడం లేదని, సింగరేణిలో ప్రైవేటీకరణను వెంటనే ఆపివేసి,కోల్ ఇండియాలో కేంద్ర ప్రభుత్వం వాటాలను అమ్మే ఆలోచనలు విరమించుకోవాలని అన్నారు. బొగ్గు బ్లాక్లుల వేలంలో ఆధానికి మేలు చేయడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నారని, కార్పొరేట్లకు మోడీ ఊడిగం చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలలో వాటాలను అమ్మరాదని ప్రైవేటుపరం చేయరాదని,సింగరేణిలో కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దుచేసి, 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని,కాంట్రాక్టు కార్మికులను జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ 10వేలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి,ఉద్యోగులను కార్మికులను పర్మనెంట్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక బాధ్యత పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఫిట్ కార్యదర్శి సంజీవచారి, ఫిట్ సహయ కార్యదర్శి బొల్లేద్దుల శ్రీనివాస్,యండి గాలీబ్ సాహెబ్, వివేక్ ,పైడి రాజు, ప్రసాద్ రెడ్డి,ఆర్ లక్ష్మణ్ రావు, గొపిసింగ్, తురాయి సతీష్, చంద్రశేఖర్, పూర్ణచంద్రరావు, అమ్మ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

**-డీఎస్పీ అబ్దుల్ రహమాన్**

కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్న్యూస్)- క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు.ఆదివారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో రామవరంలోని సాధన క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.ఏ పోటీల్లో అయినా గెలుపు,ఓటములు సహజమని అన్నారు.గెలిచినవారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.అదేవిధంగా ఓటమి చెందిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలని అన్నారు.క్రికెట్ పోటీలను నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ కాదని తెలిపారు.క్రీడాకారులందరినీ సమన్వయం చేసుకుంటూ పోటీలను విజయవంతంగా నిర్వహించడం కత్తి మీద సాములాంటిదని అన్నారు.ఈ విషయంలో క్రికెట్ పోటీల నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.మొదటి సీజన్ విజయవంతం అయిన మాదిరిగానే ఈ రెండవ సీజన్ కూడా విజయవంతం కావాలని,అందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం క్రీడాకారులు,నిర్వాహకుల కోరిక మేరకు డీఎస్పీ రెహమాన్ కొద్దిసేపు బ్యాటింగ్ చేసి అలరించారు.మొదటి మ్యాచ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ జట్టుకి లక్ష్మీ స్పోర్ట్స్ జట్ల మధ్య జరిగింది.ముందుగా బ్యాటింగ్ చేసిన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ కరుణాకర్,టూ టౌన్ సిఐ రమేష్ కుమార్,బీఎస్పి పార్లమెంటరీ పార్టీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్,సాధన గ్రౌండ్ నిర్వాహకులు మోరే భాస్కర్,మోరే రమేష్,పోటీల నిర్వాహకులు సాయి, శరత్,నున్న శివ, లింగేష్, బంటు నరేందర్,యెర్రా నాగేందర్, ధనుంజయ్, యెర్రాశ్రీనివాస్, విశ్వనాథ్, సిద్దు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.





# ఇంగ్లీష్ బోధన పై శిక్షణ తరగతులు



భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్)- గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇంగ్లీష్ మీడియం పాటశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా ఆంగ్లంలో పాఠ్యాంశాలు బోధించాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.ఆదివారం సారపాక లోని బిపిఎల్ జూనియర్ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని గిరిజన సంక్షేమ శాఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు వారానికి 20 మంది చొప్పున ఎంపిక చేసి,బిపిఎల్ కళాశాలలో పనిచేయుచున్న నిష్ణాతులైన ఇంగ్లీష్ లెక్చరర్లచే ఇంగ్లీష్ లో విద్యా బోధన పై శిక్షణ తరగతులు నిర్వహించారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో బోధించడానికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ఐటీడీఏ పీవో ప్రతిక్ జైను పాల్గొని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సూచనలు ,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఇంగ్లీష్ పాఠశాలలుగా కన్వర్ట్ చేసిన పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి, ఇంకా కట్టుదిట్టంగా ఇంగ్లీషు భాష పై పట్టు కలిగేలా ఇంగ్లీష్ భాషలో అన్ని విధాల పదాలను ,పవర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. ఇంగ్లీష్ సబ్జెక్టులపై గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి ,తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్నకళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లను పిఓ అవినందించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం, ఖమ్మం ఏసిఎంఓ లు రమణయ్య ,నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల, లెక్చరర్లు శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్.... కాంగ్రెస్ ప్రభుత్వం

**- రూ.6.75 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం**





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు రాబట్టడానికి తాను శాయ శక్తుల కృషి చేస్తానని, అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ గా చెప్పుకోవచ్చునని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రూ.6 కోట్ల 75 లక్షల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల రూపకల్పనలో ప్రభుత్వం తగినన్ని నిధులను సమకూర్చుతుందని అన్నారు. మంజూరైన డిఎంఎఫ్టి నిధులతో గోవింద్ సెంటర్ నుండి సత్యనారాయణపురం ఒకటో వార్డు వరకు సెంట్రల్ లైటింగ్, జెకె బస్ స్టాప్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్, జగదంబ సెంటర్ నుండి లలిత్ కళామందిర్ వరకు సెంట్రల్ లైటింగ్, అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుష్ షావలి, కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, సయ్యద్ అజామ్, జే కే శ్రీను, సిలివేరి అనిత, పడకంచి పద్మ, గిన్నరపు రజిత, పత్తి స్వప్న, మొగలి లక్ష్మి, అంకె పాక నవీన్ కుమార్, కుమ్మరి రవీందర్, మున్సిపల్ ఏఈ, అధికారులు ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డానియల్, నాయకులు మడుగు సాంబమూర్తి, మాజీ టిపిసిసి సభ్యులు జానీ, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూయ, మాజీ కౌన్సిలర్ సుదర్శన్ కోరి, పింగళి నరేష్ ,లింగంపల్లి శ్రీనివాస్, పట్టణ మహిళా కమిటీ సభ్యులు గాలి పల్లి స్వరూప, మేదరి నిర్మల, బత్తుల చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)-శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు ఇల్లందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జెకె కాలనీలోని శ్రీ హరిహర క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య కుటుంబీకులు జరుపుకొన్నారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి అభిషేకాలు, పూజలు, గోత్రనామ పూజలు, మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లురు సతీష్ మాట్లాడుతూ మా ఆర్యవైశ్యుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పూజించుకోవడం ఎన్నో జన్మల సుకృతం అని ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా వాసవి క్లబ్ ద్వారా పట్టణంలో పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలూగూరి మధుబాబు, కోశాధికారి సైఫా రాజశేఖర్, వ్యామసాని జనార్ధన్ రావు ,అర్వపల్లి రాధాకృష్ణ, కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, సురేష్ ,శంకర్, రమేష్, జయశంకర్, చందా నాని, అను, మణికిరణ్, ఆర్యవైశ్య మహిళల సోదరిమణులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన మండల అధ్యక్షుడిగా 'రావుట్ల'

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాసచారి స్వగృహంలో ఏర్పాటు చేయడం జరిగినది. మండల కేంద్రానికి చెందిన రావుట్ల వెంకటాచారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ విశ్వజ్ఞాచారి, కోశాధికారిగా న%శీ%చర్లబ్రహ్మ(చంటి), ఉపాధ్యక్షులుగా నంచర్ల వెంకట నరసింహాచారి, రుద్రాక్షల మల్లికార్జునచారి, సహాయ కార్యదర్శిలుగా రావుట్ల లక్ష్మణచారి, చిట్టోజు కృష్ణమాచారి, పంతంగి సురేష్ చారి, వెగ్గెల%శీ% బ్రహ్మచారి, ప్రచార కార్యదర్శులుగా బంగారు అప్పలాచారి, వజ్రాల రాధాకృష్ణమాచారి, రామ మడుగు సైదేశ్వరాచారి, మేడిద శ్రీనివాసచారి, మరో 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. బ్రాహ్మణ విశ్వకర్మ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాహుట్ల వెంకటాచారి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వృత్తిదారులందరి సంఘం ఆధ్వర్యంలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని



సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు వెళ్తానని అర్హులైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వృత్తిదారులందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ నూతన మహిళా కమిటీని ఎన్నిక**

విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ నూతన మహిళా కమిటీని ఎన్నుకున్నారు. మహిళ అధ్యక్షురాలిగా చిట్టన్నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శిగా చిట్టోజు దుర్గ, కోశాధికారిగా పంతంగి రమాదేవి లతో పాటు మహిళా కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో విశ్వ బ్రాహ్మణ విశ్వ కర్మ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి దేవరకొండ రమాదేవి సంఘం జిల్లా అధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరి రామాచారి, ప్రసంగం జిల్లా గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసా చారి, ఆ సంఘం



నాయకులు కొండపర్తి వీరభద్రా చారి తాటికొండ రవీంద్రాచారి అనుగోజు నరహరి రెబ్బలపల్లి బాబు చారి, ఎర్రోజు వెంకటాచారి, పెద్దోజు ప్రవీణ్, తాటికొండ వెంకటాచారి,జుజ్జోరి ఉపేంద్ర చారి, గుగ్గిళ్ళ వెంకటాచారి, కన్నకంటి సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత బృందాలతో ప్రదర్శన



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాయన్నపేట, చొప్పకట్లపాలెం, చిన్న బీరవల్లి, లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాత కార్యక్రమాలను కళా బృందం చేత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కళాబృందం వారు ఆటా పాట,మరియు నాటికల ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు, అంగన్వాడి కేంద్రాల వల్ల ఉపయోగాలు, గర్భిణీలకు, చిన్నారులకు సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫర్ట్ సంస్థ కోఆర్డినేటర్ బోయినపల్లి సురేష్ మాట్లాడుతూ మండలంలోని ఐదు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో సన్ టీవీ, చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మరో ఐదు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. "అమ్మ ఒడి లాంటి బడి మన అంగన్వాడి" అంటూ అంగన్వాడీ కేంద్రాలలో లభించే సేవల గురించి కళాజాత బృందం గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, అంగన్వాడీలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఎన్నికలలో విరివాడ విజయం

**భారీ మెజార్టీతో విజయఢంకా మ్రోగించిన విరివాడ**

**- 309 ఓట్లతో గెలుపు**

**- అభినందించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్ దంపతులు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** పట్టణంలో ఆదివారం జరిగిన రజక సంఘం ఎన్నికలలో విరువాడ నాగభూషణం భారీ మెజార్టీతో సమీప ప్రత్యర్ధి పర్సా.సోమయ్యపై విజయ ధంకా మ్రోగించారు. వేంసూరు రోడ్డులోని ధోభీఘాట్ లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా రజక సంఘం సీనియర్ నాయకులు, ఉద్యోగులు వ్యవహరించారు. విరివాడ నాగభూషణంను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ దంపతులు ప్రత్యేకంగా అభినందించి,రానున్న రోజులలో రజక సంఘానికి తమ పూర్తి సహాయ సహాకారాలు అందిస్తామని,రజకుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విరివాడకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు,కమల్ పాషా,నారాయణవరపు శ్రీనివాస్,పున్నం శేఖర్,భరత్,మరికంటి సత్యనారాయణ,చింతల సత్యనారాయణల తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజలకి భరోసా

**కలకోట పిఏసిఎస్ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో రెండు లక్షల 75 వేల ఎనిమిది వందల తొంబై ఒక కోట్ల బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు భరోసాగా నిలిచిందని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కలకోట పీఏసీఎస్ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53.196 కోట్లు కేటాయించడం పేద, మధ్యతరగతి ప్రజల కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. అలాగే సాగునీటి రంగానికి 28.024 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి 21 వేల 874 కోట్లు కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం అన్నారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ ద్వారా అన్ని రంగాలకు నిధులు కేటాయించడం పట్ల ఉపముఖ్యమంత్రి , ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నపిల్లల కిడ్నాపర్ల కలకలం..?

**అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు మహిళలు**

**స్థానికలు నిలదీయడంతో పరారైన మహిళలు.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.** పెనుబల్లి గ్రామంలో పిల్లల కిడ్నాపర్ల కలకలం రేపింది. పెనుబల్లి మండలం పెనుబల్లి బిసి కాలనిలోని మసీదు వద్ద ఖాళీ ప్రదేశంలో చుట్టుప్రక్కల నివాసముంటున్న వారి చిన్నపిల్లలు రోజు ఆడుకుంటూ ఉంటారు. ఆదివారం కావడంతో ఉదయం నుండే పిల్లలు పల్లె ప్రకృతి వనం, మసీదు వద్ద ఆడుకుంటున్నారు. ఆ ప్రదేశంలో ఇద్దరు గుర్తుతెలియని మహిళలు అనుమానాస్పదంగా ముఖాలకు ముసుకు ధరించి సంచరిస్తుండగా స్థానికులకు గుర్తించి అటుగా వెళుతున్న మాజీ సర్పంచ్ తావు నాయక్, స్థానిక మహిళలు అనుమానంతో వారిని విచారించగా వారి వద్ద బిస్కెట్లు, చాక్లెట్లు ఉండడంతో అనుమానం బలపడి ఇద్దరు మహిళలను నిలదీయడంతో పొంతనలేని సమాధానం చెప్పి ఊడయించారు. స్థానికులు తేరుకొని ఇద్దరు మహిళల కోసం గాలింపు చేపట్టినా జాడ తీయక పోవడంతో స్థానికలు ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్య మాధ్యమాలలో తరచుగా బిస్కెట్లు చాక్లెట్లు ఏరా చూపి పిల్లలను కిడ్నాప్ చేస్తున్న వార్తలు రావడంతో ఇద్దరు గుర్తుతెలియని మహిళలు సంచరిస్తున్నారన్న సమాచారం ప్రసార మాధ్యమాలలో గుప్పుమనడంతో పెనుబల్లి మండల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.



# మండలంలో అస్తవ్యస్తంగా పాలన!!!






**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం జిల్లా హెడ్ క్వార్టర్ కి కూత వేటు దూరంలో ఉన్న పాలన మాత్రంచాలా మందకొండ గా సాగుతున్నది. అధికారులు సమయపాలన పాటించకపోవడం. ఎంపీడీవో కార్యాలయంలో డబ్బులు పంపకాల గొడవ. ప్రజాపాలన డబ్బుల కుంభకోణం ఐకెపిలో ప్రజల సొమ్ము నాలుగు లక్షల గోల్మాల్ డబ్బులు మాయం ఒక వర్గానికి కొమ్ముకస్తున్న పంచాయతీరాజ్ ఏఈ నాసిరకం రోడ్ల నిర్మాణం ఐసిడిఎస్ లో సిగ పట్లు పోలీస్ శాఖలో సిబ్బంది కొరత ఇక రెవిన్యూ శాఖలోనిస్తేజం వీఆర్వోలు వీఆర్ఏలు లేకపోవడంతో సర్టిఫికెట్ల కోసం ఎదురుచూపులు వెరసి మండలంలో పాలన పేలవంగ సాగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు.ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రజలకు మెరుగైన పాలనందించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కని సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి, పెనుబల్లి మండల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానందతోపాటు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టీని హైదరాబాదులోని ప్రజా భవన్ లో మర్యాదగాపూర్వకంగా కలిశారు.

## కలుపు మందు తాగిన వ్యక్తి మృతి.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



కలుపు మందు తాగి బోగి సాంబశివరావు అనే వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందడంతో చౌడవరం గ్రామంలో విషాదం నెలకుంది. పెనుబల్లి మండలం చౌడవరం గ్రామనికి చెందిన బోగి సాంబశివరావు(35)శనివారం కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి మొదటి భార్య చనిపోవడంతో రెండోపెళ్ళి చేసుకున్నాడని మొదటి భార్యకి ఒక కుమారుడు, రెండో భార్యకి కుమారుడు వున్నారు. మద్యానికి బానిసవడంతో ఆమె కూడా మూడు సంవత్సరాల క్రితం వదిలి వెయడంతో అప్పటి నుండి ఇద్దరు పిల్లలతో వ్యవసాయ కూలీ చేసుకుంటూ మద్యానికి బానిసై ఒంటరిగా ఉంటున్నాడు. మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని కుటుంబ సభ్యులు స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీరక్ష అధినేత డా.గోంగూర వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం నగరంలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ వైద్యనిపుణులు, శ్రీరక్ష హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు శనివారం బోనకల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, కాంగ్రెస్ నాయకులు బండి వేంకటేశ్వర్లు, బిపి నాయక్ లు కేక్ ను కట్ చేసి డా. గోంగూర వేంకటేశ్వర్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిలో కొనసాగుతున్న డా. గోంగూర వెంకటేశ్వర్లు పేద, బడుగు బలహీన వర్గాలకు మంచి వైద్యం అందించి సమాజ సేవ కోసం పాటు పడుతూ ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేపడు తున్నారని కొనియాడారు. ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పారా శ్రీనివాసరావు, రేగళ్ళ శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సానుభూతిపరాలు మృతి

### నివాళులర్పించిన బండి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరాలు దండగల గురవమ్మ (80) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు.గురవమ్మ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ సందర్శించి గురువమ్మ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు.గురవమ్మ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని,గురవమ్మ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతురాలికి ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.రెండవ కుమారుడు దండగల రాంబాబు పోలేపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గురవమ్మ మృతదేహాన్ని సందర్శించే నివాళులర్పించిన వారిలో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు నందిగామ కృష్ణ,మంగళగూడెం జోన్ కన్వీనర్ వడ్లమూడి నాగేశ్వరావు,మండల నాయకులు అంటోని,మద్ది వెంకటరెడ్డి,దండగల వీరన్న,ఉపేందర్రావు, నరసింహారావు,కొండం కరుణాకర్,మొక్క నాగేశ్వరరావు,దండగల శ్రీను,కృష్ణ తదితరులు ఉన్నారు.



## కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ మహోత్సవం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారి అంతరార్పణ పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రథం మీద అమ్మవారిని పెనుబల్లి పీఎం బంజర పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ కార్యవర్గ సభ్యులు, సంఘం వాసవి మహిళలు, ఆర్యవైశ్య భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరిస్తాం ...బీఆర్ఎస్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి11) మండలంలో చాలా గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం లేదని వాటికి బస్ సౌకర్యం కల్పించాలని ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్లు అన్నారు. ఆదివారం కారేపల్లి ఎంపీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ , బస్ సౌకర్యం ఉన్న గ్రామాలకు అరకొరగా సర్వీస్ నడుస్తున్నాయని ఆగ్రామాలకు అదనపు సర్వీసు నడపాలన్నారు. ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఉచిత బస్ సర్వీస్ కారేపల్లి మండలంలోని 80 శాతం మహిళలకు అందుబాటులోకి రాలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్కైన చీమలపాడుకు గతంలో ఇల్లందు%--%చీమలపాడు, బస్ సర్వీసులు ఉండేవని ఆ సర్వీసు తొలగించటంతో రేలకాయలపల్లి, జైత్రాంతండా, గేటురేలకాయలపల్లి, చింతలతండా, మొట్లగూడెం పంచాయతీల ప్రజలకు బస్ సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఖమ్మం నుండి కమలాపురం, దుబ్బతండా, గేటుకారేపల్లి బస్లు నడపాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజామోద పథకాలను బీఆర్ఎస్ వ్యతిరేకం కాదన్నారు.యాసంగి సీజన్ రైతు బంధు వెంటనే విడుగల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్

**పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ అని పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తెలిపారు.బడ్జెట్ ప్రవేశపెట్టిన తరవాత శనివారం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్ అన్నారు.తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ లోనే బడుగ బలహీన వర్గాల ప్రజల కష్టాలు తీరిపోయేలా ఉన్నాయని ఆయన తెలిపారు.గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం చెప్పినట్టు 6ఆరు గ్యారంటీలను కూడా వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు.

## సత్యసాయి బాబా మందిరంలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్యసాయి బాబా మందిరంలో నేలకొండపల్లి మండలం లో ఉన్నటువంటి వాసవి క్లబ్స్ సంయుక్త ఆధ్వర్యంలో మాగశుద్ధ విది య ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా సుమారు 200 మంది వాసవి మాత కుటుంబ సభ్యులతో పంతంగి పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో హెూమం నిర్వహించారు.సుమారు 5000 సంవత్సరాల క్రితం శ్రీ వాసవి మాత అగ్ని గుండములోకి దూకిన రోజు.ఆ రోజున ఆర్యవైశ్యులు 102 గోత్రికల వారు ఉన్నారు ఆ గోత్రకులకు సంబంధించిన వారే.ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవి మాత కుటుంబ సభ్యులు వాసవి మాత పూజ హెూమం తదుపరి వచ్చిన భక్తులు అందరికీ తీర్థప్రసాదాలు,300 మందికి అమ్మవారి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ వి ఎన్ . గుమ్మడవెల్లి శ్రీనివాస్,విశిష్ట అతిథిగా నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షులు వి ఎన్.రేగూరి హనుమంతరావు,క్యాబినెట్ ట్రెజరర్ మాసెట్టి వరప్రసాద్, ఎంపీటీసీ లు రేగూరి వాసవి దోసపాటి కల్పన రీజియన్ చైర్మన్ గే ల్లా కృష్ణారావు రీజియన్ సెక్రటరీ కొత్త కరుణ డిస్టిక్ ఆఫీసర్స్ దోసపాటి చంద్రశేఖర్, కడవెండి విశ్వనాథ్ గుప్తా,బుర్లే పుల్లారావు, వెన్నమూరి సుబ్బారావు, జోన్ చైర్మన్ కొత్త రాణి క్లబ్ అధ్యక్షులు మాటూరి శేషగిరిరావు,దోసపాటి నాగేశ్వరరావు,వల్లభు పరిమళ,అత్తులూరి నాగలక్ష్మి,గెల్ల మధు వాసవి క్లబ్స్ కార్యదర్శులు కోశాధికారులు క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆత్మ దినోత్సవ హెూమంలో పాల్గొని వాసవి మాతకి వందన సమర్పణ చేశారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

### శాఖల సమీక్షలపై సమావేశం పరిమితం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 12)మండల పరిషత్ సమావేశం ఆదివారం సాదాసీదాగా సాగింది. సమావేశం కోరం పూర్తికావటమే గగనంగా మారిన సమయంలో తూతూ మంత్రంగా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాలోత్ శకుంతల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీలు పెద్దబోయిన ఉమాశంకర్, దారావత్ పాండ్యానాయక్లు ఎక్సైజ్ శాఖ సమీక్షా సందర్భంగా మండలంలోని నాల్గు మద్యం షాపు యాజమానులు సిండికేట్గా మారి అధిక ధరలకు విక్రయాలు సాగిస్తున్నారని దానిపై చర్యలేమిటని ఎస్సై వసంత లక్ష్మిని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎస్సై ఆధారాలతో పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ షాపులకు సంబంధించి సమయాపాలన పాటించటంలేదని ఎంపీటీసీ సమావేశంలో లేవనెత్తగా దానిరై స్పందించిన డీటీ కే.లక్ష్మి డీలర్లకు సూచనలు చేయటం పాటు తనిఖీలు చేస్తామన్నారు. ఈసంధర్బంగా ఎంపీపీ మాలోత్ శకుతల మాట్లాడుతూ సర్పంచ్ పాలన ముగిసిందని గ్రామాల్లో అభివృద్ధి పనులపై ఎంపీటీసీలు శ్రద్దపెట్టాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను సమర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, డీటీ కే.లక్ష్మి, ఎంపీవో పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం

**రాష్ట్ర , జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ , పిట్టల నాగేశ్వరరావు.**

**2024వ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ.**





**ఖమ్మం సూర్య బ్యూరో**గ్రామీణ వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలనుంచి ప్రజల మనానులు పొందాలని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారు . ఆదివారం ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్ లోగల శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభ జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాత్రనక పగలనక మా మారుమూల గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మ్యానుఫాటోలో గ్రామీణ వైద్యులను గుర్తింపునిచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చిందని ఆ హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు . రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న గ్రామీణ వైద్యులందరికి ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని కోరారు . ప్రభుత్వ వైద్య సేవలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములు చేసి ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగు పరచాలన్నారు . ఎన్నో ఏళ్ల నుండి ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నటువంటి గ్రామీణ వైద్యులను నాటి నుండి నేటి వరకు ఏలిన ప్రభుత్వాలు ఇంతవరకు గుర్తింపుని ఇవ్వకపోవడం శోచనీయమన్నారు . ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన గ్రామీణ వైద్యులకు గుర్తింపునిచ్చి ఆదుకోవాలని అన్నారు . ఆర్ఎంపీల సమస్యల కోసం పోరాడుతాం అరుణోదయ సాంస్కృతిక నాయకురాలు విమలక్క . గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విమలక్క తన ఆటపాటలతో గ్రామీణ వైద్యులను ఉత్సాహపరిచారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ వైద్యులు బతుకులు మారటం లేదని వారికి ప్రభుత్వం పూర్తి గుర్తింపు ఇచ్చేంతవరకు అండగా ఉండి ఉద్యమాలు చేస్తామన్నారు . అనంతరం రాష్ట్ర నాయకుల చేత 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు . అలాగే గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాఖ్య ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ , నాయకులు లెక్కల నగేష్ , శంకర్ , రంగు రవీందర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి , ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులుడాక్టర్ వై ప్రసాద్ , డాక్టర్ సింధూజ , డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు , డాక్టర్ కుటుంభాక శ్రీరామ్ , జిల్లా నాయకులు నారపోగు సుదర్శన్ , ఎన్ మణికుమార్ , జి వెంకటరామయ్య , దొడ్డ పోలురాజు ,టి రాము , కే రాములు,దాసరి శ్రీనివాసరావు , రాయల శ్రీనివాసరావు , ఎండి మహమూద్ , షేక్ హుస్సేన్ మియా , బి వెంకటేశ్వర్లు , అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు .

## సింగరేణి లో వాహన నిర్వాహణకు టెండర్ ల ఆహ్వానం

ఇల్లెందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఉపరితల గని నందు ఒక నాన్ ఎ.సి అంబులెన్స్ , నాన్ ఎ.సి జీపు వాహనాల కోరకు టెండర్లను ఏరియా జీఎం ఆనంద్ ఆహ్వానించారు. ఈ టెండర్ ధరఖాస్తులు ఈనెల 13 నుండి మార్చ్ 4వ తేదీ సాయంత్రం 4.30 వరకు స్వీకరించబడుతాయని, వాహన రకం, వాహనా ఖాళీల సంఖ్య నెలవారీ కీ.మీటర్లు, రోజుకు కేటాయించిన వాహన గంటలు కాలపరిమితి కేటాయించిన గనులు, విభాగాలను ఆయన ఈ విధంగా తెలిపారు. నాన్ ఎ.సి 2 డబ్ల్యూ డి జీపు , నెలకు 2వేల కీ.మీటర్లు 12/24 గంటలు, 3 సంవత్సరాల కాల పరిమితి తో కోయగూడెం ఉపరితల గని లో నడపబడుతుందని తెలిపారు. అదేవిధంగా నాన్ ఎ.సి అంబులెన్స్ వాహనం నెలకు వెయ్యి కీ.మీటర్లు , 24 గంటలు ,3 సంవత్సరాల కాల పరిమితితో కోయగూడెం ఉపరితల గని నడప బడుతుందని తెలిపారు. వాహన టెండర్ దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత గా ఓసి ప్రభావిత నివాసులు, భూ నిర్వాసితులు లని, రెండవ ప్రాధాన్యత గా మాజీ కార్మికుల నిరుద్యోగ పిల్లలు, మూడవ ప్రాధాన్యత గా, ఒసి ప్రభావిత ప్రాంత నిరుద్యోగులనీ పేర్కొన్నారు. కావున అర్హత గల ధరఖాస్తు దారులు తగిన దృవీకరణ పత్రాలు, ఆధారాలతో సంప్రదించి ధరఖాస్తు చెసుకొవాలని, వివరాలకు పర్చేజ్ విభాగం, జి.యం కార్యాలయం, ఇల్లందు ఏరియా లో సంప్రదించ వచ్చునని పేర్కొన్నారు.



## ఈ నెల 16న జరుగు సమ్మెను జయప్రదం చేయండి

**– ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిలు కంచర్ల, గెద్దాడి**

**– బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి**

**– నిరంకుశ పాలను వ్యతిరేకిద్దాం**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని పలు వస్త్ర దుకాణాల్లో పనిచేస్తున్నకార్మికులకు, కేంద్ర ప్రభుత్వ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం కార్మికులకు కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జములయ్య గెద్దాడి నగేష్ మాట్లాడుతూ బిజెపి కోసంప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుండి కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి దేశంలో అనుసరిస్తున్న మతతత్వ ,ఆర్థిక ,విధానాల వల్ల ప్రజల జీవనాధాయం తగ్గుతూ పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తుందని చెప్పారు. గతంలో రైతులపై నిందించబడిన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. చనిపోయిన 750 రైతు కుటుంబాలకు ఇప్పటికైనా నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలకంటే తక్కువ అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం నాలుగు లక్షల కోట్లు రైతులు నష్టపోతున్నారని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీల పిలుపుమేరకు ప్రజలందరూ ఈ నెల 16న జరగబోవు సమ్మెలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు వీరస్వామి, త్రినాథ్, చప్పిడి కోటేశ్వరరావు, సందబోయిన శ్రీనివాస్, జీవిమాల్, సీఎంఆర్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## నేడు మధిర లో ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో):నేడు మధిరలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నూతన కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి సోమవారం మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ప్రజలు గమనించి, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాల్వంచ కళాపరిషత్ కొండలరావును ఘనంగా సన్మానించిన భద్రాద్రి కళాభారతి కమిటీ.





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల భద్రాచలంలో భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో జరిగిన 22వ అంతర్ రాష్ట్ర నాటికలు , జానపద సాంస్కృతిక సంబరాల సందర్భంగా పాల్వంచ కళాపరిషత్ వ్యవస్థాపకులు వేముల కొండలరావు ను ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 26వ తేదీన భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో కళాభారతి 22వ సంవత్సర సాంస్కృతిక సంబరాలలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన కళాకారుల ప్రదర్శనలు ఘనంగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగిన కార్యక్రమాలలో సినీ టీవీ జానపద కళాకారులు పాల్గొని ప్రేక్షకులను చక్కగా అలరించారు. ఈ సందర్భంగా పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కొండలరావును సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కళాభారతి గౌరవాధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ ,కళాభారతి ప్రధాన కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు, సలహాదారులు చావా లక్ష్మీనారాయణ, భరత పుత్రులు సినిమా నిర్మాత, నటులు వెంకటరమణ, తిప్పన సిద్ధులు ,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.